TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 46 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.09.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00







# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం



రంగారెడ్డి : అమృత్ తెలంగాణ: కాలుష్యంతో నిండిపోయిన మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు విషతుల్యమైన నీటితో ఇబ్బందులు పడుతున్న నల్లగొండవాసులకు మాట ఇచ్చాననీ, కచ్చితంగా ఆ మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. దానికోసమే మూసీ ప్రక్షాళన కోసమే మూసీ రివర్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఉస్మాన్‌సాగర్ వద్ద రూ.7,360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేస్ –2, 3 పనులకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి వందేండ్లకు పైగా తాగునీరు అందుతున్నదంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టే కారణమని అన్నారు. కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. 1965లో మంజీరా నది నుంచి, 2002లో కృష్ణా నది జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి, ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని, తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని పరోక్షంగా గత ప్రభుత్వ వైఫల్యాల్ని ఎత్తిచూపారు. నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్లు చేసిన పాపాలు పోవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందన్నారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించబోతున్నామనీ, ఇందులో 16 టీఎంసీలు హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం, 4 టీఎంసీలతో చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి, మూసీని ప్రక్షాళన చేస్తామని వివరించారు. పదేండ్లు అధికారంలో ఉన్నవాళ్లు మూసీనది ప్రక్షాళన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నామనీ, ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నరని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రితో మాట్లాడుతానని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేస్తామనీ, దీనికి అందరూ కలిసి రావాలని కోరారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న తెలంగాణ సమాజానికి అంకితం చేస్తామని ప్రకటించారు. 'మూసీ నది మురికి కూపంగా ఉండాలి గంగా, యమునా, సబర్మతీ నదులు మాత్రమే ప్రక్షాళన కావాలా?' అని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రాజెక్టు విషయంలో ముందుకేవెళ్తామన్నారు. కొందరు తాటిచెట్టులా ఎదిగినా బుద్ధి మాత్రం రాలేదని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జంటనగరవాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేండ్లలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తూ, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం......



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ సెప్టెంబర్ 08, అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో సోమవారం రోజున అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సారంగాపూర్ ఎంపీడీఓ లక్ష్మి కాంత రావు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ పై చర్చించినారు. సారంగాపూర్ మండలంలో పోలింగ్ బూత్ పాతవి 76 ఉండగా ఒక పోలింగ్ బూత్ పెరిగింది మొత్తం 77 అయినవి సారంగాపూర్ మండలంలో పెరిగిన పోలింగ్ బూత్ పొనుకూరు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యంరెడ్డి, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆత్రం నాగోరావ్, టీ ఆర్ యస్ పార్టీ నుండి దేవి శంకర్ బిజెపినుండి బిజెపి మండల అధ్యక్షులు కాల్వ నరేష్, కాంత్ రెడ్డి, మాజీఎంపీటీసీనారాయణఅన్ని రాజకీయ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తాం గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్



పాఠశాలకు శుద్ధ జలం యంత్రాన్ని అందజేసిన దృశ్యం




పదిహేను వేల స్మార్ట్ టీవీ అందజేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్, సెప్టెంబర్ 8 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని నిగ్వా ఉన్నత పాఠశాలకు రూ.30వేల శుద్ధజలయంత్రం, సోనారి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.15వేల స్మార్ట్ టీ.వి లను టెంటామాస్ మెగాసన్ సంస్థ,గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్ మాట్లాడుతూ... సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని,సమాజహితం అందరి అభిమతం కావాలని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.విజయ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్,సురేష్,ఫౌండేషన్ సభ్యులు జి.రాజేశ్వర్, నాగభూషణ్,దత్తాద్రి,రోహిత్,సాయికృష్ణ,మాజీ సర్పంచ్ రాజు,మాజీ ఎంపీటీసీ దేవిదాస్,విఠల్,లక్ష్మి,స్వరూప ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం.







ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, చదువు ఒక్క మనిషి జీవితాన్నే కాకుండా సమాజాన్ని కూడా అభివృద్ధి చేస్తుందని అన్నారు. అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరిలో జ్ఞానాన్ని, స్వీయ–విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. పాఠశాల నుంచి బయలుదేరిన విద్యార్థుల ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి ప్రజలకు చదువు గొప్పతనాన్ని చాటింది.విద్యార్థులు అక్షరాస్యత ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి, అక్షరాస్యతను ప్రోత్సహించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నొక్కి చెప్పారు.

## మూసీ లూటీ కోసమే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నిధులను లూటీ చేయడం కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. గోదావరి జలాలను వాడుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టుపై చిల్లర ప్రచారం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు ముక్కునేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కల్పతరువు, కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టే అన్న నిజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్లన్నసాగర్–మూసీ అనుసంధాన ప్రాజెక్టు ఓ క్రిమినల్ చర్య అని అన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి కాకుండా మల్లన్నసాగర్ నుంచి నీళ్లను ఎందుకు తెస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తెచ్చేందుకు రూ.1,100 కోట్లతో బీఆర్ఎస్ హయాంలో రూపొందించిన అంచనాలు రూ.7,390 కోట్లకు ఏడు రెట్లు ఎందుకు పెరిగాయో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కూడా రూ.1.50 లక్షల కోట్లకు పెంచిందన్నారు. విడతల వారీగా దోపిడీ చేసేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీకే రూ.వేల కోట్ల కాంట్రాక్టులు ఇస్తున్నారని అన్నారు. బనకచర్ల కోసమే మేడిగడ్డను రిపేర్ చేయించడం లేదన్నారు. సొంత డబ్బులతో మూడు పిల్లర్లు రిపేర్ చేయిస్తామంటూ ఎల్ అండ్ టీ సంస్థ ముందుకొచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు.

## నిర్మల్ జూనియర్ కళాశాలలో మత్తు నిరోధక అవగాహన కార్యక్రమం

### యువత మత్తు దూరంగా ఉండాలి - వాడేకర్ లక్ష్మణ్






బాలికల జూనియర్ కళాశాల నిర్మల్

నిర్మల్, సెప్టెంబర్ 8: అమృత తెలంగాణ నిర్మల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం మదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణపై చైతన్యం కలిగించే సెషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ – "మత్తు పదార్థాలు క్షణికానందం కలిగించినా, జీవితాన్ని నాశనం చేస్తాయి. అలవాటు పడ్డ వెంటనే విద్య, కుటుంబం, భవిష్యత్తు అన్నీ కూలిపోతాయి. కాబట్టి విద్యార్థులు మత్తు దూరంగా ఉండి, మంచి అలవాట్లు అలవరుచుకోవాలి. పెద్ద లక్ష్యాలను పెట్టుకొని కృషి చేస్తేనే విజయాన్ని అందుకోవచ్చు" అని సూచించారు. అలాగే ఆయన విద్యార్థులను ఉద్దేశించి – "తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలి. సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి. సమయానికి చదువు, క్రమశిక్షణతో కూడిన జీవనం మీ జీవితానికి బలమైన పునాది అవుతుంది" అని ప్రేరణాత్మకంగా ఉద్బోధించారు. తదుపరి, రచయిత, గాయకుడు తోట లక్ష్మణ్ తన పాటలతో, భావోద్వేగపూరితమైన మాటలతో విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు. ఆయన ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుని, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జుఫిసియన్ సుల్తానా, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తుకారాం, కళాశాల అధ్యాపక వర్గం, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా ఈ సెషన్ విని, చురుకైన చర్చలో పాల్గొని, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ – ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు మేలైన మార్గదర్శనం అందిస్తాయని, యువతను మత్తు వంటి దుష్ప్రవృత్తుల నుండి దూరంగా ఉంచడానికి తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## బీజేపీకి చాన్స్ ఇవ్వొద్దు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న సంక్షోభాన్ని తమకు అనుకూలంగా మల్చుకునేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయించింది. ఇతర పార్టీలకు చెందిన నాయకులను ఘర్ వాపసీ పేరిట కాంగ్రెస్‌లో చేర్చుకోవాలనీ, బీఆర్ఎస్ నుంచి వచ్చే విషయంలో మరింత స్పీడ్‌గా వ్యవహరించాలని సూచించింది. రాజకీయ పరిణామాలు మారుతున్న నేపథ్యంలో నాయకత్వం క్రియాశీలకంగా ఉండాలనీ, ముఖ్యంగా చేరికల విషయంలో దూకుడుగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేసింది. ముఖ్యంగా పార్టీని వీడిన నాయకులకు తిరిగి రావాలని ఆహ్వానించింది. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వారంరోజుల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమించాలని నిర్ణయించింది. ఈ నెలాఖరులో గ్రామ, మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా అన్ని స్థాయిలో నాయకులు కృషి చేయాలని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరముందని సూచించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని భావిస్తోంది.

# పత్తి దిగుబడి అంచనా కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు



హాజరైన రైతు సంఘం నాయకులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : పత్తి మార్కెటింగ్ సీజన్ 2025–26 కోసం జిల్లా సగటు దిగుబడిని ఖచ్చితంగా అంచనా వేయడం కోసం ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ తో సోమవారం క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ ద్వారా సేకరించిన డేటా ఆధారంగా పత్తి సేకరణ సాఫ్ట్‌వేర్‌లో MSP (తక్కువ ధర హామీ) ప్రక్రియను ప్రారంభించేందుకు కావలసిన ఆధారిత సమాచారం Cotton Corporation of India (CCI)కి అందించబడుతుంది.

కమిటీలో ఉన్నవారు:

జిల్లా కలెక్టర్ – కమిటీ చైర్‌పర్సన్ జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్ CPO,AD మార్కెటింగ్ సభ్యులు

పత్తి మార్కెటింగ్ సీజన్ 2025–26 కోసం లిజిల్లా సగటు పత్తి దిగుబడి (Average Cotton Yield per Acre)ను ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన సందర్భం లో ఈ కమిటీని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్, హైదరాబాద్ వారి సూచనల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది.

కమిటీ బాధ్యతలు:

2025–26 పత్తి సీజన్‌లో విత్తిన విస్తీర్ణం, అంచనా దిగుబడి, ఉత్పత్తి వివరాలను మండలాల వారీగా సేకరించడం.

రైతులు, FPOలు, వ్యవసాయ నిపుణులు మరియు పంట కోత ప్రయోగాలు ద్వారా వాస్తవిక అంచనాకు రావడం.

భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా సగటు దిగుబడిని క్వింటాళ్లలో లెక్కించడం.

అసాధారణ కేసులు పరిశీలించి, ధృవీకరించడం.

రాష్ట్ర స్థాయికి 20 సెప్టెంబర్ 2025లోపు ధృవీకరించిన నివేదిక సమర్పించడం.

ఈ కమిటీ ఏర్పాటు ద్వారా పత్తి దిగుబడిపై ఖచ్చితమైన అంచనా చేయబడతుంది. ఇది కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ద్వారా MSP (లాభదాయక ధర) ప్రక్రియలు ప్రారంభించడానికి కీలకంగా ఉపయోగపడుతుంది.జిల్లా వ్యవసాయ అధికారి సభ్య–కన్వీనర్‌గా వ్యవహరిస్తారని , అవసరమైన డేటా, సమావేశాలు సంప్రదింపుల నిర్వహణ బాధ్యత తీసుకుంటారు. ఈ కమిటీ నిర్ణయాలు, అభివృద్ధి చర్యలు జిల్లా రైతు సమాజానికి ప్రత్యక్షంగా లాభదాయకం కానున్నాయి. ఈ సమావేశం లో సంబధిత అధికారులు, రైతులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల - 2025 నిర్వహణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో సమీక్ష సమావేశం



హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం పోలింగ్ కేంద్రాలు , ఓటర్ జాబితా సమీక్ష సమావేశం నిర్వహించారు . రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని,వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ప్రచురణ పై ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పై చర్చించారు. మండల స్థాయి లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో జితేందర్ రెడ్డి, dpo రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జుమ్మేరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు అధికారులకు స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్య వల్ల మనిషి ప్రయోజకుడిగా మారుతాడని వివరించారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలిపారు. పలు నీతి కథల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపారు.

అనంతరం వారోత్సవ కార్యక్రమాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో డి. భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు


అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పటికే జిల్లాలో 98 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థల్ని సందర్శించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న అధికారులందరినీ ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈనెల 10వ తేదీన జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన ఉందని, అధికారులంతా తమ తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 68 దరఖాస్తులు ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర



అమృత్ తెలంగాణఆదిలాబాద్ ప్రతినిధి : ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, rdo స్రవంతి స్వీకరించారు. ఈసందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 68 దరఖాస్తులు వచ్చాయని, సంబధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలుజిల్లాఅధికారులు,AOవర్ణ, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు

## నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి.నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి. నిన్న రాత్రి వరకు సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిమజ్జనం ఉత్సవాల ముగిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన ఎక్కడా లోటుపాట్లు లేకుండా కార్యక్రమం పూర్తయింది తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, అగ్నిమాపక, ఆరోగ్య, ట్రాన్స్‌పోర్ట్ వంటి విభాగాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, గణేష్ ఉత్సవ కమిటీలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఈ సాంప్రదాయ కార్యక్రమం విజయవంతమైందని కలెక్టర్ అభినందించారు. వినాయక సాగర్‌లో నిమజ్జనానంతరం పారిశుద్ధ్య చర్యలను వేగంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసు సిబ్బంది, గణేష్ కమిటీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని యన్‌టిఆర్ మినీ స్టేడియంలో జిల్లా ఉద్యోగుల కోసం వివిధ క్రీడా పోటీలు





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : తెలంగాణ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని యన్‌టిఆర్ మినీ స్టేడియంలో జిల్లా ఉద్యోగుల కోసం వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు మరికొన్ని ఆటలు ఉత్సాహంగా సాగాయి. ప్రతి విభాగంలో పోటీదారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించడంలో క్రీడల ప్రాధాన్యత అమూల్యమని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం లో పీడీలు ఎం. శ్రీనివాస్, రమణారావ్, అన్నపూర్ణ, సత్తయ్య, అంబాజీ, భోజన్న, వెన్నెల, భూమన్న పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డబుల్ ఓటర్లు ఉండకుండా చర్యలు చేపడతామని, ఒకరు ఒకటి కంటే ఎక్కువ కేంద్రాల్లో ఓటరుగా ఉన్నట్లయితే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 4,49,302 మంది ఓటర్లు ఉన్నారని, వారి సౌకర్యార్థం 892 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్క బూత్‌లో 700%–%800 మందికి మించి ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతినిధులను కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అనేక అంశాలపై అధికారులు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కరాటే గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ..

వేములవాడ :అమృత్ తెలంగాణ: వేములవాడ పట్టణంలోని మహదేవ్ ఫంక్షన్ హాల్‌లో ఓకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. అకాడమీ ఫౌండర్, చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పరీక్షల్లో సుమారు 80 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని వివిధ బెల్టులు, సర్టిఫికెట్లు పొందారు. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు మైలారం రాము, రోమాల ప్రవీణ్ హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..చిన్న వయసులోనే కరాటే శిక్షణ పొందడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. గత 35 ఏళ్లుగా కరాటే శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అనేక పతకాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించిన అబ్దుల్ మన్నాన్ సేవలను కొనియాడారు.

# సిమెంట్ పరిశ్రమపై చిగురించిన ఆశలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా పునరుద్ధరణ కు నిర్ణయం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిమెంట్ పరిశ్రమ పై ఎట్టకేలకు కదలిక వచ్చింది సీసీఐ పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అనేక వనరులు ఉండడంవల్ల పరిశ్రమను తిరిగి పునరుద్ధరించవచ్చని అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ అన్నారు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో సీసీఐ పునరుద్ధరణ పై చర్చ జరిగింది ఈ సందర్భంగా ఆదిలాబాద్ లో సీసీఐ పరిశ్రమ ఏర్పాటు ఆవశ్యకత ఉపాధి తదితర విషయాలను మంత్రితోపాటు పరిశ్రమల శాఖకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో, తెలంగాణ ముఖ్య కార్యదర్శి ఎ. రామకృష్ణ రావు, సీసీఐ సిఎండీ సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సీనియర్ అధికారులతో కలిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ ప్రతిపాదనలను పరిశీలించారు. ఆధునిక యంత్రాంగంతో ప్లాంట్ పునరుద్ధరణకు సుమారు రూ. 2,000 కోట్లు అవసరమని సీసీఐ యాజమాన్యం తెలిపింది. పునరుద్ధరించబడిన తర్వాత ఈ ఫ్యాక్టరీలో సుమారు 3,000 మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతమని, ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ద్వారా విస్తృతమైన లాభాలు కలుగుతాయని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇంత పెద్ద పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, ప్రైవేటీకరణ లేదా డిస్ఇన్వెస్ట్‌మెంట్ (అంశాల విక్రయం) ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఖండిస్తుందని స్పష్టంగా తెలిపారు. సీసీఐ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు కోరిందని, వీటిని త్వరలో సమర్పిస్తామని ఆయన వివరించారు.

ఇకపోతే, ఈ ప్రాంతంలో 2,000 ఎకరాల మేర ఉన్న ఉన్నత ప్రమాణాల చున్నపు రాళ్ల (లైమ్‌స్టోన్) నిల్వలు ఈ ఫ్యాక్టరీ స్థిరంగా కొనసాగేందుకు బలాన్నిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో గనులు / భూభాగాల ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల డైరెక్టర్ వెల్లూరు క్రాంతి, టిజీఐఐసి ఎండీ శశాంక్ టాండూర్, సీసీఐ ప్లాంట్ జీఎం శరద్ కుమార్, సీసీఐ రీజినల్ మేనేజర్ ఉమేష్ కుమార్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి పాల్గొని తమ సూచనలు అందించారు.

# జిల్లాలో తుది వరద నష్టం నివేదికలను వెంటనే సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ఇటీవలి భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినందున ఆయా ప్రాంతాలలో సంభవించిన వరద నష్టానికి సంబంధించి నియోజకవర్గాల వారిగా నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వరద నష్ట నివేదికలకు సంబంధించిన వివరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల్లో వరదల కారణంగా సంభవించిన పంట నష్టం, ఫస్ట్ నష్టానికి సంబంధించి స్పష్టమైన నివేదికలను

సమర్పించాలని అన్నారు. ఇప్పటికే వరద రాష్ట్ర అంచనాలను సిద్ధం చేసినట్లయితే, ఎస్టీవో తో అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు.






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 08: జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు జరుపుకున్నారు ,సత్యసాయి సేవా కేంద్రం అద్వర్యం లో ప్రభుత్వా ఎరియా ఆసుపత్రిలో రోగులా అటెండర్లకు ఒకపూట మధ్యానం భోజనంకు అయ్యే ఖర్చును అందించి ఆహారము పంపిణీ,తరువత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు వొళ్లాల అశోక్ కుమార్, ఇందూరి అనిల్ కుమార్, ఎండీ యాకూబ్,విజయ్ చరణ్,సతీష్,అజరుద్దీన్ , ప్రశాంత్,మల్లేష్ ,సురేష్ , మహిళా ఫిజియోథెరపీ వైద్యులుశిరీష, లక్ష్మి,రమ్య, స్వప్న,మైమున తబస్సుమ్,మనీషా పాల్గున్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసిన ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి టీపీసీసీ చీఫ్ గా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యండి సద్దాం ఉన్నారు

# మాజీ జడ్పీటీసీ కుమారుడి మృతదేహం లభ్యం..



అమృత్ తెలంగాణ కోరుట్ల రూరల్ సెప్టెంబర్ 8 మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి 28 గత 13 రోజుల క్రితం ఎస్సారెస్పి కాలువలో వినాయక విగ్రహం తీసుకోని వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి పడగ ఈ రోజు తాటిపెల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పి కాలువలో లభ్యం అయ్యింది. గత కొన్ని రోజుల తరబడి పోలీసులు, మత్స్యకారులు అధికారులు ఆయన ఆచూకీ కోసం గాలించారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు తాటిపర్తి జీవన్ రెడ్డి వినతిపత్రం



వినతి పత్రం అందజేస్తున్న జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 08 జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ కి విచ్చేసినఎస్సి , ఎస్టీ , మైనార్టీ , వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన వినతిపత్రం అందజేశారు జగిత్యాల పట్టణానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008 లో ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి నూకపల్లి రెవెన్యూ పరిధిలో దాదాపు 100 చదరపు గజాలలో కేటాయింపు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం ఆర్థిక ఇబ్బందితో మధ్యంతరంగా నిలిచిపోయాయి, 2014 లో ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు అయినటువంటి దాదాపు 2000 వరకు ఉన్నటువంటి ఓపెన్ ప్లాట్స్ తోపాటు ఇతర యాదస్థితిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను తొలగించి డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది ఆగస్టు 4 వ తేది రోజున ప్రజావాణిలో స్వయంగా కలెక్టర్ కు మా దృష్టికి వచ్చినవి లిస్ట్ ఇచ్చి వేరిఫికేషన్ చేయాలని కోరడం జరిగింది ఇంత వరకు మున్సిపల్ ఆఫీస్ కానీ రెవెన్యూ అఫీస్ కి కానీ వేరిఫికేషన్ కోసం పంపడం జరగలేదనీ తక్షణమే కలెక్టర్‌తో మాట్లాడి వేరిఫికేషన్ చేసి అర్హులకు ఇండ్లను కేటాయించేలాచర్యలు తీసుకోవాలి అని అన్నారు పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున కోరేది వేరిఫికేషన్ చేసి అర్హులకు ఇండ్లను కేటాయించాలి గతంలో కేటాయించిన డబల్ బెడ్రూమ్ ఇండ్లలో కూడా సుమారు 1000 కి పైగా కాలిగా ఉన్నాయి గత ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేసినవాటికి మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయిందనీ అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ముఖ్యమంత్రి మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందినీ 2 సంవత్సరాలు అవుతున్న డబల్ బెడ్రూమ్ లో నివసించని వారి అనర్హులుగా గుర్తించి అర్హులకు డబల్ బెడ్రూమ్ కేటాయించాలనీ అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు వివిధ స్థాయిలో నిలిచిపోయిన వాటికి ముఖ్యమంత్రి నిధులు 52 కోట్ల రూపాయలు మంజూరు చేశారనీ వివరించారు, వివిధ స్థాయిలో నిలిచిపోయిన 1611ఇందిరమ్మ ఇంటి గృహాల ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులను ఇంటివారిని చేయాలని కోరారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే కలెక్టర్ కు అర్హులైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వేరిఫికేషన్ చేయలని సూచించారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే వేరిఫికేషన్ చేస్తాం అని తెలిపారు1611ఇంటి నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తామని తెలిపారు,కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త, పాత బస్టాండ్ మధ్యలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 08 జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువ ఉండడం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ లేకపోవడం వల్ల ప్రజల రద్దీ రోజురోజుకి పెరిగిపోతుంది కాబట్టి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి పోలీస్ క్వార్టర్స్ యందు గతంలో జిల్లా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు అని తెలిసినది పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని కమర్షియల్ గా వాణిజ్యపరంగా వాడుకునీ దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ కు, పోలీసు కుటుంబాలకు ఆదుకునేందుకు వీలుగా ఉంటుందనీ, రోడ్డుపైన ట్రాఫిక్ రద్దీ తక్కువ అయ్యే అవకాశం ఉంటుందనీ అన్నారు 2023 సంవత్సరంలోనే అట్టి స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి టెండర్లు పిలిచినప్పటికీ ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడంతో అట్టి నిర్ణయం అలానే నిలిచిపోయిందనీ ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ యందు రోడ్డు వైపు పెట్రోల్ డీజిల్ పంపు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఏర్పాటు చేసి పోలీస్ కుటుంబాల సంక్షేమర్థం వాడుకునే విధంగా త్వరగా చర్యలు చేపట్టాలనీ కోరారు, ఈ విషయం గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారనీ అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ను మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హాట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది మేడిగడ్డ వద్ద కట్టడం వలన సాంకేతిక లోపం ఏర్పడినదనీ కాలేశ్వరం ప్రాజెక్టును తుమ్మడి హాట్టి వద్ద నిర్మించడానికి వీలున్న కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం తప్పిదాల వలన మేడిగడ్డ వద్ద నిర్మించినది నేషనల్ డ్యాం అథారిటీ సేఫ్ కూడా బ్యారేజ్ ని మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది అని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నానని గత ప్రభుత్వం తుమ్మడి హట్టి వద్ద కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించకుండా మేడిగడ్డ వద్ద నిర్మించడం వల్ల అనేక తప్పిదాలు జరిగినవి ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తుమ్మడి హట్టి వద్ద ఆలస్యం చేయకుండా బ్యారేజ్ నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు, కేవలం 10,000 కోట్ల రూపాయలతోని తుమ్మడి హట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసుకొని నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు తీసుకొని రావచ్చుఅని అన్నారు, సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు.




అమృత్ తెలంగాణ కోరుట్ల రూరల్ జోగన్ పల్లి గ్రామం లో జడ్పీహెచ్ స్ పాఠశాల లో యాంపిపిస్ పాఠశాలలో లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల మరియు నాయకులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయులను సన్మానించ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి బద్దం తిరుపతి రెడ్డి సామ నగేష్ పల్లికొండ నరేష్ మెన్దే రాజేందర్ బిట్కూ సహదేవ్ ఎల్పుల అంబేద్కర్ ఇంద్రల హరీష్ కొండూరి ప్రశాంత్ కనికరపు రాజేశం మెన్దే జయంత్ దూలూరి నర్సింహులు ముత్యపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ తెలంగాణ ఎఫెక్ట్

# కోరుట్లలో వీధి కుక్కల నియంత్రణకు రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది



వీధి కుక్కలను పడుతున్న మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 08 కోరుట్ల పట్టణంలో గత కొద్ది రోజులుగా వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న అమృత తెలంగాణ ప్రతినిధి కోరుట్లలో కుక్కల స్వైర విహారం శీర్షికతో వార్తా ప్రచురించడంతో మున్సిపల్ అధికారులు అప్రమత్తమై పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టడం మొదలైంది, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటి నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టినట్లు పట్టణ ప్రజలకు బరోసా ఇచ్చారు. స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం నిర్వహించారు. ఎంఐఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎంఏ రఫీ, 2వ వార్డు హాజీపూరలో వీధి కుక్కలను పట్టుకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలను పట్టుకొని ఏబిసి సెంటర్ కు తరలించి, ఆపరేషన్ చేయించి తిరిగి వదిలిపెడతామని, తెలిపారు,పట్టణంలో ఇకపై ప్రతిరోజు వీధి కుక్కలను పట్టుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావలసిన అవసరం లేదు అన్నారు,ఎక్కడ సమస్య ఉన్న వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు,ఇట్టి చర్యల పట్ల కోరుట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, చాలా రోజుల నుంచి సతమతమవుతున్న సమస్యకు ఇప్పటికీ ప్రజలకు ఊరట లభించింది.


అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక
2025-08-25
https://www.amruthtelangana.com/

కోరుట్లలో వీధి కుక్కల స్వైర విహారం - ప్రజల భద్రతకు సవాల్

తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం: అధికారులు.

కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 24 కోరుట్ల పట్టణంఅభివృద్ధి చెందుతున్న కొద్దీ మౌలిక వసతులు పెరుగుతున్నాయి. కానీ వీధి కుక్కల సమస్య మాత్రం రోజురోజుకూ తీవ్రమవుతోంది. పగటిపూట నిశ్శబ్దంగా కనిపించే వీధి కుక్కలు రాత్రివేళల్లో గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు, పాదచారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు వీటికి బలి కావడం ఆందోళన కలిగిస్తోంది, ఇటీవలి కాలంలో పట్టణంలో పలు కాలనీలు, బస్తీల్లో వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. రోడ్లపై నడుస్తున్న వారిని తరుమడం, స్కూళ్లకు వెళ్తున్న చిన్నారులను కరవడం వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో బైక్‌పై ప్రయాణిస్తున్నవారిని కుక్కలు వెంబడించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కుక్కల కాట్లతో గాయపడినవారికి రేబీస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఇది అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది కుక్కల కాట్లతో ఆసుపత్రులకు చేరుతున్నారని, వ్యాక్సిన్ తీసుకోకపోతే ప్రాణాపాయం తప్పదని వైద్యులు చెబుతున్నారు. వీధి కుక్కల పెరుగుదలకు పలు కారణాలు ఉన్నాయి. చెత్తను నియంత్రించకపోవడం, ఆహారం కోసం వీధులపైకి వచ్చే జంతువులను అరికట్టకపోవడం ప్రధాన కారణాలనీ,అలాగే మున్సిపల్ అధికారులు సమయానికి శస్త్రచికిత్సలు (స్టెరిలైజేషన్) చేయకపోవడం వల్ల వీటి సంఖ్య వేగంగా పెరుగుతోంది. అని పట్టణ ప్రజలు వాపోతున్నారు,కొంతమంది కరుణతో వీధి కుక్కలకు ఆహారం పెడుతు అవగాహన లేకుండా వీధుల్లోనే పెట్టడం వలన మరింత గుంపులుగా చేరి విరుచుకుపడే పరిస్థితి ఏర్పడుతోందనీ అంటున్నారు, అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు పలు సూచనలు చేస్తున్నారు చిన్నపిల్లలను రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. వీధి కుక్కలు గుంపుగా ఉన్న ప్రదేశాలను దాటేటప్పుడు జాగ్రత్త వహించాలి. కుక్కలను రెచ్చగొట్టే చర్యలు చేయకూడదు. ఎవరైనా కుక్క కరిస్తే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ తీసుకోవాలనీ త్వరలోనే పరిష్కారం చేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు,ఇది ఇలా ఉండగా ప్రజల భద్రత కోసం మున్సిపల్ అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనీ శస్త్రచికిత్సల ద్వారా వీధి కుక్కల సంఖ్యను తగ్గించడం, శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరమని అలాగే ప్రతి కాలనీలో శుభ్రతపై దృష్టి పెట్టాలనీ కుక్కల సమస్యను తేలికగా తీసుకుంటే రాబోయే రోజుల్లో మరింత పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉందనీ పట్టణ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు వీధి కుక్కల సమస్య కేవలం ఒక పట్టణ సమస్య కాదు అన్ని గ్రామాల్లో,పట్టణాల్లో ఇది ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన విషయం, ప్రజలు స్వయంగా జాగ్రత్తలు పాటించడం, అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. లేదంటే వీధి కుక్కల స్వైర విహారం ప్రజల జీవితాలను ఇబ్బందులకు గురి చేస్తూనే ఉంటుందనీ ఇటు ప్రజలు,అటు అధికారులు అందరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని విజ్ఞానవంతులు చెబుతున్నారు.

అమృత్ తెలంగాణలో ప్రచురించిన వార్త

# రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ల కార్యాలయాల ముట్టడి





ఈరోజు కోరుట్ల నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో కోరుట్ల ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ ముట్టడి మాల మహానాడు నాయకులు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 8, జాతీయ మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఇచ్చిన పిలుపు మేరకు మల్లాపూర్ మాల మహానాడు నాయకులు ఎంఎల్ఏ కార్యాలయాన్ని ముట్టడించి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు ఇచ్చిన వినతిపత్రం పై మాట్లాడుతూ జి. ఓ 99 రోస్టర్ విధానం వలన ఎస్సీ గ్రూప్ 3లోని 26 మాల అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మమ్మల్ని కేటగిరి 3లో 26 కులాలుగా పొందుపరిచారు న్యాయ స్థానాల అదేశనుసారంగా కాకుండా ఏక పక్షంగా వర్గీకరణ జరిపడం వలన మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ రోస్టర్ విధాన ఉత్తర్వులు ఏప్రిల్ 4,2025 న ప్రభుత్వం జారీ చేసింది దీని ప్రకారం 16 గా ఉన్న మాలలు ,ప్రస్తుతం 22 పాయింట్ కు మారడం తో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈవిధానం వల్ల ఇ జనీరింగ్ ,మెడికల్ సీట్లలోనే కాకుండా ఉద్యోగాల్లో 3 రావాల్సిన చోట ఒకటే వస్తుందని వీటిని శాస్త్రీయంగా పరిశీలించి రోస్టర్ 22నుండి 16 కు తగ్గించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి మాలలకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇచ్చి కోరామన్నారు

# ఝరాసంగం కేజీబివి పాఠశాలకు సుస్థి

ఝరాసంగంఅమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైరల్ జ్వరాలతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న సంపు లీకై ఆవరణ అంతా మురుగునీరు నిలిచి కంపు కొడుతోంది. దీంతో పాఠశాల పరిసరాలన్నీ ఈగలు, దోమలు స్వైర విహారం చేసన్తూ అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, సాయి కుమార్ పాఠశాలను సందర్శించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులతో వారు మాట్లాడారు.



పాఠశాలలో ఇంతమంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నా.. స్పెషల్ ఆఫీసర్ ఎందుకు పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మండల వైద్యాధికారిని పిలిపించి పాఠశాలలో ప్రత్యేక వైద్య క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాఠశాల ప్రత్యేక అధికారికి ఆదేశించారు. వారి వెంట సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె చంద్రన్న ఉన్నారు.

# రైతులకు అందని యూరియా.. పట్టించుకోని అధికారులు

మిరుదొడ్డి : అమృత్ తెలంగాణ: వేసిన వరి పంటకు సరిపడా యూరియా అందకపోవడంతో రాత్రింబవాలనుకున్న రైతు వేదికల వద్ద రైతులు నిద్రపోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడంతో సకాలంలో యూరియా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తీ చేస్తున్నారు. గత వారం రోజుల నుండి మండలానికి యూరియా రాకపోవడంతో వచ్చిన యూరియాను ఒకే బస్తా ఇవ్వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు రైతులకు యూరియాను అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు ధర్నాలు మరొకవైపు యూరియా కష్టాలు తప్పడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కష్టం వచ్చిందని రైతన్నలు అంటున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు యూరియాను అందించాలని కోరుతున్నారు.


# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహా, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,




# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com